بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 10.05.2024 (Telugu)**

# సరియ్యా హజ్రత్ అబూసల్మ (రజి), సరియ్యా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉనైస్ (రజి) మరియు సరియ్యా రజీ ఆధారంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన, దైవ మార్గంలోని ఖైదీల కొరకు మరియు పాలస్తీనీయుల కొరకు దుఆ పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 10.05.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ
نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోని పలు సరాయా (యుద్ధాల)ను నేడు నేను ప్రస్తావింతును. ఇందులో భాగంగా మొదటగా బనూ అసద్ తెగ దుష్టత్వములను సరియ్యా అబూ సల్మ (రజి)ను ప్రస్తావింతును. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయాన పాల్గొనని యుద్ధంను "సరియ్యా" అంటారు. కాని వారు స.అ.స. యుద్ధం కొరకు అనుచరులను పంపేవారు. వీటిలో కూడ వారి స.అ.స. జీవిత చరిత్రపు కొన్ని కోణాలు, వారి స.అ.స. తెలివి తేటలు, ముస్లింల రక్షణ పద్ధతి, శత్రువుల పట్ల సానుభూతి వ్యవహారం, వారి స.అ.స. జీవిత చరిత్ర ఆదర్శంగా కనిపిస్తుంది.

సరియ్యా అబూ సల్మ (రజి) ముహర్రమ్ హిజ్రి నాలుగవ సం॥లో వారి స.అ.స. మేనత్త సోదరుడు మరియు హజ్రత్ హంజ (రజి) స్థన్య సోదరుడు హజ్రత్ అబూ సల్మ బిన్ అబ్దుల్ అసద్ మఖ్జూమీ (రజి) నాయకత్వంలో జరిగింది. వీరు బదర్, ఉహద్ యుద్ధంలో పాల్గొన్నారు. ఈ యుద్ధ నేపథ్యం ఇట్లు గలదు. ఉహద్ యుద్ధ పరిస్థితులు, సంఘటనల వలన మదీనాలో నివసిస్తున్న దాంబికులు, యూదులు, మదీనాలోని చుట్టు ప్రక్కల తెగల హృదయాలలో ముస్లింలను త్వరలోనే అంతం చేయవచ్చుననే ఆలోచనలు, భావాలు కలగడం మొదలైనవి. కావున అందరి కంటే మొదట బనూ అసద్ బిన్ ఖజీమ తెగ ముస్లింలపై దాడి చేటయుకు ప్రణాళిక రచించెను. ఈ తెగ నాయకుడు తులైహా బిన్ ఖువైలద్, అతని సోదరుడు సల్మ ప్రజలను సమాకూర్చుతు ఒక సైన్యంను సిద్ధం చేసెను. బనూ అసద్‌లోని ఒక వ్యక్తి ఖైస్ బిన్ హారిస్ బిన్ ఉమైర్ ముస్లింలపై దాడి చేయవద్దని తన జాతికి హితబోధ చేసెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే వారు దాడి చేయక ముందే ముస్లింలు తమ రక్షణ కొరకు స్వయంగా వారి ప్రాంతంపై దాడి చేయాలని వారు స.అ.స. నిర్ణయించిరి. కావున వారు స.అ.స. 150 మంది అనుచరులతో కూడిన సైన్యంను ఆయా తెగలను అణగదొక్కుటకు పంపించిరి.

ఈ సైన్యం తమ కదలికలను రహస్యంగా కొనసాగిస్తు నాలుగు రోజుల ప్రయాణం తర్వాత ఖతన్ పర్వతం సమీపంలో బనూ అసద్ బిన్ ఖజీమా చెలిమ వద్దకు చేరుకొనెను. అక్కడికి చేరుకోగానే

దాడి చేసి వారి పశువులను వశపరచ్చుకొని, వారి పశుకాపరులలోని ముగ్గురిని బంధించిరి. మిగతా కాపరులు పారిపోవుటలో సఫలమైరి. పారిపోయిన ఆ కాపరులు బనూసఅద్‌కు ఈ దాడి గురించి సమాచారమందిస్తు అతిగా చెప్తూ ముస్లిం సైనికుల సంఖ్యను చాలా పెంచి చెప్పిరి. తద్వారా బనూ అసద్ భయాందోళనకు గురై అటు ఇటు చెల్లాచెదురై పోయెను. వారిని పట్టుకొనుటకు హ్రజత్ అబూసల్మ (రజి) తమ సహచరులను పంపిరి. కాని ఎవరు తారస పడలేదు. వారు (రజి) శత్రువుల మొత్తం సామాగ్రిలోని ఐదవ వంతు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు విడదీసి, మిగతా సామాగ్రిని అనుచరులలో పంచిరి. హ్రజత్ అబూ సల్మ (రజి) మృతి గురించి ఇట్లు వ్రాయబడెను. వారు (రజి) తిరిగి మదీనాకు చేరుకున్నప్పుడు వారి గాయం మరల అధికమైనది. తద్వారా వారు అనారోగ్యానికి గురైరి. అదే సంవత్సరం జమాదిఉల్ అఖర్ 3వ తేదీన వారు మృతి చెందిరి.

బనూ అసద్ నాయకుడు తులైహా బిన్ ఖువైలద్ ప్రస్తావన కూడ గలదు. అనంతరం వారు ఇస్లాంలో చేరిరి. కాని మరల ఇస్లాంను విడిచి మార్గభ్రష్టులైరి. అంతేకాక ప్రవక్తుత్వ బూటకపు ప్రకటన చేసి అల్లర్లకు పాల్పడెను. కాని ఓటమికి గురై అరబ్ దేశంను విడిచి పారిపోయెను. కొంత కాలం తర్వాత పశ్చత్తాపానికి గురై ఇస్లాం యుద్ధాలలో పాల్గొని తమ వీరత్వంను ప్రదర్శించాడు. హిజ్రి 21వ సంవత్సరంలో అమరుడయ్యెను. అల్లాహ్ తఆలా అతనికి పుణ్య శుభం కలిగించాలని భావించి ఇస్లాం స్వీకరించు అనుగ్రహం అతనికి కల్పించెను.

ఇలాగే సరియ్య హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉనైస్ (రజి) ప్రస్తావన గలదు. హ్రజత్ అబ్దుల్లాహ్ (రజి) బైఅతె ఉఖ్బా సానియ, బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధాలలో పాల్గొన్నారు. వీరు సిరియాలో హిజ్రి 54వ సం॥లో లేదా మరి కొన్ని కథనాల ప్రకారం హిజ్రి 74వ సం॥లో మృతి చెందారు. హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) హిజ్రి 4వ సం॥ ముహర్రమ్‌లో ఈ యుద్ధ వివరాలను ఇట్లు వ్రాశారు. ఖురైష్ ప్రేరేపణ, ఉహద్ యుద్ధంలో ముస్లింల తాత్కాలిక పరాజయం వలన ఇప్పుడు అతి వేగంగా భయానక ఫలితములు వెలువడుతుండెను. ఈ రోజులలోనే బనూ అసద్ తెగస్తులు మదీనాపై దాడి చేయుటకు సన్నాహాలు చేస్తుండెను. బనూ లిహ్‌యాన్ ప్రజలు తమ నాయకుడు సుఫ్యాన్ బిన్ ఖాలిద్ ప్రేరేపించినందున మక్కాకు సమీపంలో ఉన్న తమ స్వదేశం ఉర్నలో ఒక పెద్ద సైన్యంను ప్రోగు చేస్తుండెను. వారు మదీనాపై దాడి చేయాలని సంకల్పిస్తున్నారనే సమాచారం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందినది.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమయం, సందర్భంను మంచిగా అంచనా వేసుకునేవారు, అరబ్ వివిధ తెగల పరిస్థితి, వాటి నాయకుల శక్తి, ప్రభావం పట్ల మంచి అవగాహన కలిగి ఉండిరి. ఈ వార్త అందగానే ఈ దుష్టత్వం, ఈ అల్లరి, ప్రేరేపరణ మొత్తం బనూ లిహ్‌యాన్ నాయకుడైన సుఫ్యాన్ బిన్ ఖాలిద్ పనే అని, అతని ఉనికి మధ్యలో లేకున్నచో మదీనాపై దాడి చేయుటకు బనూ లిహ్‌యాన్ తెగస్తులు ఎన్నటికి సాహసించరని వారికి అర్థమైంది. ఇటువంటి పిలుపు ఇచ్చుటకు సుఫ్యాన్ లాంటి శక్తివంతుడైన నాయకుడు బనూ లిహ్‌యాన్ తెగలో మరెవరు లేరనే విషయం కూడ వారికి అవగతమైంది. కావున వారు స.అ.స. తమ సైన్యంను పంపడంతో పేద ముస్లిలకు ఇబ్బంది కలుగడమే కాక దేశంలో

కూడ రక్త పాతానికి తెర లేచే అవకాశమున్నదని భావించి ఇట్లు నిర్ణయించిరి. ఒక వ్యక్తి వెళ్లి అవకాశం లభించగానే ఈ అల్లర్లకు ముఖ్య కారకుడైన సుఫ్యాన్ బిన్ ఖాలిద్‌ను హత్య చేయవలెను. ఇందుకు వారు స.అ.స. అబ్దుల్లాహ్ బిన్ ఉనైస్ అన్సారీ (రజి)ను పంపించిరి. కనుక అబ్దుల్లాహ్ బిన్ ఉనైస్ (రజి) ఎంతో చాకచక్యంగా బనూ లిహ్‌యాన్ శిబిరంనకు చేరుకొనిరి. వారు వాస్తవంగానే మదీనాపై దాడి చేయుటకు తీవ్ర సన్నాహాలలో నిమగ్నమై ఉండిరి. రాత్రి పూట అవకాశం అందిపుచ్చుకొని సుఫ్యాన్‌ను హత్య చేసిరి. బనూ లిహ్‌యాన్‌కు ఈ విషయం తెలియగా వారు అబ్దుల్లాహ్ (రజి)ను వెంబడించిరి. కాని అబ్దుల్లాహ్ (రజి) వారికి దొరకకుండా తప్పించుకొని వచ్చేసిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంనకు అబ్దుల్లాహ్ బిన్ ఉనైస్ (రజి) చేరుకోగానే వారి ముఖంను చూసి వారు స.అ.స. వారు సఫలమైనారని గుర్తించిరి. కావున వారిని చూడగానే వారు స.అ.స. ఇట్లనిరి. اَفْلَحَ الْوَجْهُ అనగా సఫలమైన ముఖం కనిపిస్తుంది. బదులుగా అబ్దుల్లాహ్ (రజి) ఎంతో చక్కగా ఇట్లు వేడుకొనిరి. اَفْلَحَ وَجْهُكَ يَارَسُوْلَ اللهِ అనగా ఓ దైవ ప్రవక్త స.అ.స. ఈ విజయం మొత్తం మీదే. అప్పుడు తమ చేతి కర్రను బహుమతిగా అబ్దుల్లాహ్ (రజి)కు బహుకరించిరి. స్వర్గంలో ఆసరాకు నీకు ఈ కర్ర ఉపయోగపడును. ఈ కర్రను ఎంతో వినమ్రత, అభిమానంతో అబ్దుల్లాహ్ (రజి) తన వద్ద పెట్టుకొనిరి. తమ సమాధిలో ఈ కర్రను పెట్టాలని ఆదేశించిరి. కావున అలాగే చేయబడెను.

వారు సల్లల్లాహు అలైహి వసల్లం సుఫ్యాన్ బిన్ ఖాలిద్ కుట్ర చాలా భయంకరమైదని, అతని హత్యను దేశ శాంతి కొరకు చాలా దయానుగ్రహమని భావిస్తున్నట్లు అబ్దుల్లాహ్ (రజి) సఫలమై తిరిగి వచ్చినందుకు వ్యక్తపరచిన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆనందం, ఈ అసాధారణ పని వలన వారికి ఇచ్చిన బహుమానంతో తెలుస్తుంది. శాంతిని నాశనం చేశారని, మానవ ప్రాణాలను హరిస్తున్నారని శత్రువులు వారి స.అ.స.పై నిందలు మోపుతారు. మానవ ప్రాణ విలువలను వారు స.అ.స. ఎంతగా రక్షించేవారనగా శత్రువు తెగస్తుల ప్రాణాలను రక్షించుటకు కూడ ఒక పద్ధతిని అవలంభించి, ఒక వ్యక్తిని హత్య చేసి మిగతా ప్రజల ప్రణాలను కాపాడిరి. ఇది మానవ సానుభూతి శిఖర స్థాయి. నేటి బూటకపు నాయకులు కొందరిని హత్య చేయు సాకుతో అమాయక పిల్లలు, స్త్రీలు, వృద్ధులను హతమారుస్తున్నారు. యుద్ధంలో ఇది సర్వ సాధారణమని ఎంతో మొండిగా మాట్లాడుతున్నారు. యుద్ధంలో కూడ చిన్న పిల్లలను, వృద్ధులను, స్త్రీలను, నేరుగా యుద్ధంలో పాల్గొనని వ్యక్తులను హత్య చేయకూడదని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్పష్టంగా ఆదేశించేవారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శం, ఇస్లాం బోధన ఇట్లుండెను.

అనంతరం సరియ్యా రజీని ప్రస్తావిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. దీని వివరాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. కావున దీని కొంత భాగంను ప్రవేశ పెట్టుతాను. ఈ సరియ్యా హిజ్రి నాలుగవ సం॥ సఫర్ నెల ఆరంభంలో మొదలై రజీ ప్రాంతంలో జరిగింది. మన రిసెర్చ్ సెల్ సరియ్యా రజీ గురించి ఒక సూచన ఇట్లు వ్రాసినది. అది తెలుసుకోదగ్గది. కొన్ని తేదీలు భిన్నంగా ఉన్నాయి. అధిక చరిత్రకారులు సరియ్యా రజీ యుద్ధ తేదీ హిజ్రి నాలుగు సఫర్ నెల అని వ్రాశారు. దీని వివరాలు ఇట్లు తెలుపబడతాయి. హజ్రత్ ఖుబైబ్ (రజి), హజ్రత్ జైద్ (రజి)లను మక్కాలో విక్రయించబడెను. ఇంతలోనే నిషేధ నెలలు

మొదలైనందున మక్కా ప్రజలు వారిని బంధించి ఉంచిరి. నిసేధిత నెలలు ముగిసిన తర్వాత వారిద్దరిని హ్యాత చేయబడెను. కనుక హిజ్రి 4 సఫర్ తేదీని ఒప్పుకున్నచో నిషేధిత నెలలు మొదలైనవనే విషయం భావ్యం కాదని తెలుస్తుంది. అందుకే హిజ్రి 3వ సం॥ షవ్వాల్ నెలలోని చివరి రోజులలో ఈ యుద్ధం సంభవించిందనే విషయం సరియైనదని తెలుస్తుంది. హిజ్రి 4వ సం॥ సఫర్ నెలలో హజ్రత్ ఖుబైబ్ (రజి) మరియు హజ్రత్ జైద్ (రజి) అమరులు చేయబడిన తర్వాత వారి అమరత్వ వార్త మదీనాకు చేరుకున్నందున క్రమేణ ఇదే తేదీ కథనాలలో వ్రాయబడింది. వవాస్తవం అల్లాహ్‌కే తెలుసు.

ఈ యుద్ధం గురించి ఇట్లు వ్రాయబడెను. బనూ లిహ్‌యాన్ నాయకుని హత్యకు అసలు కారణం ఏమనగా అతడు తమ తెగస్తులను ప్రతీకారం కొరకు రెచ్చగొడుతుండెను. ముస్లింలతో ప్రతీకారం తీర్చుకొనుటకు ప్రణాళిక రచిస్తుండెను. ఫలితంగా ఒక ప్రణాళికతో అజల్, ఖారహ్ తెగలలోని కొందరు వ్యక్తులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇట్లనిరి. మా తెగలలో ఇస్లాంకు చాలా మంచి పేరున్నది. అక్కడ ఇస్లాం సందేశం అందించుటకు మీరు మాతో తమ కొందరు వ్యక్తులను పంపించండి. బదులుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వెంట కొందరిని పంపించిరి. చరిత్ర పుస్తకాలలో ఆయా అనుచరుల సంఖ్య 10 అని గలదు. కాని ఏడుగురి నామములు మాత్రమే లభిస్తాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆసిమ్ బిన్ సాబిత్ (రజి) లేదా ముర్సద్ బిన్ అబీ ముర్సద్ (రజి)ను అధికారిగా నియమించిరి. తర్వాతి సంఘటనలు మున్ముందు ప్రస్తావించబడును. ఇన్ షాఅల్లాహ్.

ఖుత్బా జుమా ముగింపులో దుఆలకు పిలుపునిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు మరల నేను యెమెన్‌లోని ఖైదీల కొరకు దుఆలు చేయాలని ప్రత్యేకంగా చెప్పదలచితిని. ప్రత్యేకంగా అక్కడి సదర్ లజ్నా కూడ అయిన మహిళ కొరకు. వారిని చాలా ఇబ్బందికర పరిస్థితిలో బంధించి, పెట్టారు. వారి మాట ఒప్పుకొనుటకు సిద్ధంగా లేని మరి కొందరిని కూడ బంధించారు. వారి విడుదలకు తగిన ఏర్పాట్లు అల్లాహ్ తఆలా కల్పించాలని ప్రత్యేక దుఆలు చేయండి.

పాకిస్తాన్‌లోని ఖైదీల కొరకు కూడ దుఆ చేయండి. పాలస్తీనా ప్రజల కొరకు కూడ దుఆ చేయండి. పరిస్థితులు చక్కబడుతున్నట్లే అవుతాయి మరల క్షీణిస్తాయి. ఇజ్రాయీలీ ప్రభుత్వం మొండితనంతో వ్యవహరిస్తుంది. అల్లాహ్ తఆలా వారికి ఈ హింస నుండి త్వరగా విముక్తి కల్పించుగాక, తమ బాధ్యతను చెల్లించుటకు ముస్లింలను కూడ అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ أَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہ! اِنَّ اللّٰہَ یَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*